క్లుప్తంగా

అన్నదానం

పెద్దతిప్పసముద్రం : మండలంలోని బూర్లపల్లికి చెందిన హరితేజ, నాగవేణి దంపతుల కుమార్తె ఉజ్వల గౌడ పుట్టిన రోజును యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో మాలూరు సమీపంలోని ఎంఎస్‌వీ ఆశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని 50 మంది చిన్నారులకు స్వీట్లతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆశ్రమంలోని చిన్నారుల మధ్య పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. కార్యక్ర మంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

మదనపల్లె సిటీ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటిసంవత్సరం డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఎస్సీ, బీకాం, బీఏ, బీఏ ఆనర్స్ కోర్సులకు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం అన్ని సౌకర్యాలతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. డిగ్రీ పరీక్షల్లో తమ విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తున్నారన్నారు. విద్యార్థినుల ఉత్తమ విద్యకు, క్రమశిక్షణకు, భద్రతకు మహిళా డిగ్రీ కళాశాలలో చేరాల్సిందిగా కోరారు.

46 మంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపిక

తంబళ్లపల్లె: మండల కేంద్రంలోని వెంకటసుబ్బారెడ్డి ప్రభుత్వ ఐటీఐలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 46 మంది ఇంటర్వ్యూల్లో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బెంగళూరు, తిరుపతి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీ ప్రముఖులు కార్యక్రమానికి హాజరై విద్యార్హత, సామర్థ్యం పరీక్షించి అభ్యర్థులను ఎంపిక చేశారు.

ప్రగతి పథంలో పెద్దతిప్పసముద్రం

- మండలంలో రూ.280 కోట్లతో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి
- రూ.64 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు
- అంతర్ జిల్లా, సరిహద్దు కర్ణాటక రాష్ట్రంలోకి కలుపుతూ తారు రోడ్ల పనులు
- గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఊపందుకున్న అభివృద్ధి



కొండయ్యగారిపల్లిలో నాడు-నేడులో పాఠశాల ముఖద్వారం


కొండయ్యగారిపల్లి ప్రభుత్వ పాఠశాల

పెద్దతిప్పసముద్రం : ఒకప్పుడు అత్యవసర సమయంలో ఒక రోగి వద్దకు 108 వాహనం వెళ్లాలంటే వాహనాలు నడిపే పైలెట్లు సైతం ఫలానా ఊరా, అక్కడికి ఎలా వెళ్ళాలి అని అనుకునే వాళ్లు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఎగుడు దిగుడుగా గుంతల మయమైన మట్టి రోడ్లన్నీ తారు రోడ్లుగా సుందరంగా సంతరించుకున్నాయి. ప్రస్తుతం ఏ కుగ్రామమైనా సరే ఎక్కడి నుంచి ఎప్పుడు ఫోన్ వచ్చినా 108 సిబ్బంది సునాయాసంగా రోగి వద్దకు వెళ్లి సకాలంలో వారిని ఆసుపత్రికి తరలించి ఎంతో మందికి జీవం పోస్తున్నారు. గత 40 ఏళ్ల చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలే కాకుండా అంతర్ జిల్లా, సరిహద్దు కర్ణాటక రాష్ట్రానికి సైతం తారు రోడ్లు వేయించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కింది.

రూ.10 కోట్లతో డబల్ రోడ్డు పనులు

ఆర్అండ్‌బీ ద్వారా మండలంలోని తుమ్మరకుంట సమీపం నుంచి కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉన్న టి.సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లి క్రాస్ వరకు రూ.10 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. మరో రూ.70 లక్షలతో 4.3 కిలోమీటర్ల పాటు సింగిల్ రోడ్డు పనులు చేపట్టారు. పంచాయతి రాజ్ శాఖ ద్వారా మండలంలో రూ.5.90 కోట్లతో 113 కిలోమీటర్ల పాటు తారు రోడ్డు, రూ.3.20 కోట్లతో 11 కిలోమీటర్ల పాటు సిమెంటు రోడ్డు పనులు పూర్తి చేశారు. ప్రధానంగా మండలంలోని నవాబుకోట, తుమ్మరకుంట, బూర్లపల్లి పంచాయతీలతో పాటు కందుకూరు పంచాయతీ గొడుగువారిపల్లి, నిలువురాతిపల్లి, గొల్లపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు సరిహద్దు కర్ణాటక రాష్ట్రం చేలూరుకు వెళ్ళాలంటే టి.సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లి క్రాస్ మీదుగా ప్రయాణించేవారు. ఎమ్మెల్యే చొరవతో నవాబుకోట నుంచి అడ్డదారిలో అంతరాష్ట్రం చేలూరుకు కలుపుతూ వేసిన రోడ్డు కారణంగా ప్రజలకు 10 కిలోమీటర్ల అదనపు దూరం తగ్గడంతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అంతర్ జిల్లా అయిన సత్యసాయి జిల్లాలోకి కూడా కలుపుతూ తారు రోడ్లు వేయడంతో చిరకాల వాంఛ నెరవేరిందని ప్రజలతో పాటు రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పురాతన ఆలయాలకు మహర్దశ

శిథిలావస్థకు చేరుకున్న పురాతన కాలం నాటి ఆలయాలకు ఈ ప్రభుత్వంలో పూర్వ వైభవం సంతరించుకుంది. మండలంలోని తుమ్మరకుంట కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయానికి రూ.40 లక్షలు, కాట్నగల్లులో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయగా సదరు ఆలయ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. అంతేగాక మండలంలోని అంకిరెడ్డిపల్లి సమీపంలో వెలసిన శ్రీ భైరవేశ్వరస్వామి ఆలయం ఎదుట కమ్యూనిటి భవనానికి రూ.5 లక్షలు, మండలంలోని టి.సదుం పంచాయతి చెన్నరాయునిపల్లి సమీపంలో వెంసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి రూ.50 లక్షల నిధులను కేటాయించగా సదరు పనులు కూడా పూర్తయ్యాయి.

8.26 కోట్లతో నాడు-నేడు పనులు

మండలంలో మొదటి విడతలో 20, రెండవ విడతలో 23 ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు ద్వారా ఎంపిక చేశారు. మొత్తం 43 స్కూళ్ళకు నాడు-నేడు ద్వారా 8.26 కోట్ల నిధులను ప్రభుత్వ స్కూళ్ళను ప్రైవేటు కన్నా దీటుగా అన్ని మౌలిక వసతులతో పాఠశాలల రూపు రేఖలనే మార్చేశారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికే పిల్లల తల్లిదండ్రులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

రైతులకు రూ.9.81 కోట్లతో పరిహారం

ప్రకతి వైపరీత్యాల కారణంగా దెబ్బ తిన్న పంటలు, తడిచి ముద్దయిన ధాన్యం బస్తాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంది. మండలంలోనే ప్రభుత్వం మూడు విడతల్లో 9,815 మంది రైతులకు రూ.9.81 కోట్ల పరిహారం సొమ్మును వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసింది.

1,750 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసింది. గత టీడీపీ పాలనలో ట్రాన్స్‌ఫార్మర్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నా కూడా గత ప్రభుత్వం రైతాంగం గోడును పెడచెవిన పెట్టింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రైతాంగం కసం ప్రత్యేక చొరవ చూపించారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్నవే కాకుండా ఈ ఐదేళ్ళలో దరఖాస్తు చేసుకున్న వారికి రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద తిప్పసముద్రం మండలంలోనే అత్యధికంగా 1.750 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను అన్నదాతలకు మంజూరు చేశారు.

రూ.8.22 కోట్లతో ప్రభుత్వ భవనాలు

మండలంలో ఇప్పటి వరకు పూర్తి అయిన 11 గ్రామ సచివాలయాలు, 10 రైతు భరోసా కేంద్రాలు, 5 వెల్‌నెస్ సెంటర్లకు ప్రభుత్వం ద్వారా రూ.8.22 కోట్ల నిధులు ఖర్చు చేశారు. మిగిలిన నాలుగు సచివాలయాలు, ఐదు ఆర్‌బీకేల పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.


అంకిరెడ్డిపల్లిలో గ్రామ సచివాలయం


సత్యసాయి జిల్లాకు కలుపుతూ వేసిన తారు రోడ్డు


కర్ణాటక రాష్ట్రానికి కలుపుతూ వేసిన తారు రోడ్డు


చౌడేశ్వరి ఆలయ కమ్యూనిటీ భవనం


20 వైఎస్సార్ విలేజ్ క్లినిక్

చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి


పెద్దతిప్పసముద్రం : తుమ్మరకుంటలో ప్రచార దృశ్యం


బెంగళూరు దొన్నసంద్రంలో ప్రచారం చేస్తున్న నాయకులు


బి.కొత్తకోట: బందారువారిపల్లెలో ప్రచారం


కలిచెర్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం : సీఎం వైఎస్ జగన్ కృషితో ఎంపీ, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిలు చరిత్రలో నిలిచేలా తంబళ్లపల్లి నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివద్ధి చేశారు. అభివృద్ధిని చూసి ప్రజలంతా ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఎంపీపీ మహమూద్, మండల కన్వీనర్ గణపతిరెడ్డి, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి రియాసత్ అలీఖాన్ అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు మండలంలోని తుమ్మరకుంట పంచాయతీలో విస్తృతంగా ప్రచారం చేశారు. సర్పంచ్ లోకేష్, ఎంపీటీసీ రవి, నాయకులు సుబ్బరాం, అంజి, గిరిస్వామి, సాదిక్, రఘునాథ్‌రెడ్డి, మంజునాథ్ రెడ్డి, రవికుమార్, ఓబులేసు, శీనా, రాజారెడ్డి, సీవీ రమణ, సుబ్రమణ్యంరెడ్డి, సుబ్బిరెడ్డి ,భాస్కర్‌రెడ్డి, సురేంద్ర, ఆసిఫ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో వైఎస్సార్‌సీపీ ప్రచారం

బి.కొత్తకోట : ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని, వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలనిన కోరుతూ కర్ణాటకలోని బెంగళూరులో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బెంగళూరులోని యలహంక, దొన్నసంద్ర, కేఆర్‌పురం, దేవనహళ్లి, వైట్‌ఫీల్డ్ తదితర ప్రాంతాల్లో నియోజకవర్గానికి చెందిన వారు అత్యధికంగా నివశిస్తున్నారు. వీరికి నియోజవర్గంలోని వారి స్వస్థలాల్లో ఓటు ఉంది. దీనితో తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన నాయకులు డి.రామకృష్ణారెడ్డి (పెదబాబు), మల్లికార్జునరెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, బీసీ.రెడ్డి, ప్రసాద్ తదితరులు బెంగళూరు వెళ్లి ఇక్కడ నివశిస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రచారం చేశారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట నగర పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థులైన మిథున్‌రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలకు ఓట్లువేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అలాగే మండలంలోని శీలంవారిపల్లె పంచాయతీలో సర్పంచ్ నాగిరెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ మిట్టపల్లె భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో, నాయనబావి పంచాయతీలో సర్పంచ్ జయరామిరెడ్డి, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, గుడిపల్లె పంచాయతీ సర్పంచ్ గిరిజ, బండారువారిపల్లె పంచాయతీలో సర్పంచ్ యు.సాంబశివ, గోళ్లపల్లె పంచాయతీలో సర్పంచు పుష్పలత, ఎంపీటీసీ విమలమ్మ, మొటుకు పంచాయతీలో సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ ఎ.గౌతమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం

పెద్దమండ్యం : పెద్దమండ్యం, కలిచెర్ల గ్రామాలలో మంగళవారం ప్రజాప్రతినిధులు నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువకులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ పీరమ్మ, ఆర్‌బికే ఛైర్మన్ చాను, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, మాజీ జడ్పీటిసీ గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు జింకా విశ్వనాధ, సోదనపల్లె బాషా, పద్మావతమ్మ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


రెడ్డెప్పనాయుడు కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని, రానున్న ఎన్నికల్లోనూ ఆయనకు అండగా నిలబడాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని 7, 8 వార్డుల్లో కౌన్సిలర్‌లు మేడికుర్తి లత, ఇన్‌చార్జ్ పసుపురవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలు ఘనస్వాగతం పలికారు. రెడ్డెప్పనాయుడుకాలనీ, సీటీఎం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో కలిగిన మేలును వివరించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ అనేకానేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. జగనన్న అమలుచేసిన పథకాలతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 99 శాతానికి పైగా అమలుచేసి, జగనన్న తన విశ్వసనీయతను నిరూపించుకున్నారన్నారు. 2014లో చంద్రబాబు ఇలాగే కూటమిపేరుతో మూడుపార్టీలతో కలిసి 100 పేజీల ఉమ్మడి మేనిఫెస్టోలో 600 అబద్ధపు హామీలను ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని, 2024లో సూపర్ సిక్స్ పేరుతో అలవిగాని హామీలను గుప్పిస్తున్నారన్నారు. జగనన్న చెప్పాడంటే.. చేస్తాడనే నమ్మకం ప్రజలందరిలో ఉందన్నారు. రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి పీ.వి.మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌కు రెండుఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ డిష్. రామకృష్ణారెడ్డి, ఎల్‌ఐసీ.సుధాకర్, డాక్టర్.ఏ.వి.సుబ్బారెడ్డి, రెడ్డి డాక్టర్.పి.ద్వారకనాథరెడ్డి, సిలార్‌ఖాన్, మెట్రోబాబ్‌జాన్, నీరుగట్టిరమణ, సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఆర్టీఏ నూర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

– ప్రచార కార్యక్రమంలో పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి


ములకలచెరువులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ములకలచెరువు : తంబళ్లపల్లె నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు కళ్లారా చూస్తున్నారని, ఎవరు మంచి చేశారో ఆలోచించి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం ములకలచెరువు మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని, సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం మొత్తం సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు అవసరం ఉన్నచోట గుర్తించి పనులు పూర్తి చేయించామన్నారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీదే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచు రహమత్‌బీ, ఎంపీటీసీలు ఆయిషా, రేష్మా పాల్గొన్నారు.

పేదల సంక్షేమాన్ని అడ్డుకున్న ద్రోహి చంద్రబాబు

- 10వేల కోట్ల నిధులు జమకాకుండా కుట్ర
- కూటమి గెలవకూడదని కోరుకుంటున్న పేదలు


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి

మదనపల్లె : ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుని పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా కుట్రలు చేస్తూ, రాష్ట్రప్రజలపై కక్ష తీర్చుకుంటున్న ప్రజాద్రోహి చంద్రబాబునాయుడని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ....వైఎస్సార్ చేయూత, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆసరా, జగనన్న విద్యాదీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ తదితర 5 సంక్షేమ పథకాల కింద రూ.10వేల కోట్ల నిధులు పేదల ఖాతాల్లో జమచేయనివ్వకుండా చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేశారన్నారు. జగనన్న విద్యాదీవెన అందకపోవడంతో సరైన సమయంలో ఫీజులు కట్టలేక పేద విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు అందకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలన్నా...సంక్షేమ పథకాలన్నా టీడీపీ అధినేత చంద్రబాబుకి కడుపుమంట అన్నారు. చంద్రబాబు కారణంగా వరుసగా రెండునెలలు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెన్షన్ అందుకోలేక నానా అవస్థలు పడ్డారన్నారు. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసి, అక్కచెల్లెమ్మలు, విద్యార్థులు, రైతులకి సాయం అందకుండా వారి జీవితాలతో ఆడుకునే కుట్రకు తెరలేపాడన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలోనూ అమల్లో ఉన్న సంక్షేమ పథకాల పంపిణీకి కోర్టు అనుమతిచ్చిందని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం నిధులు విడుదల కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇది చంద్రబాబు పైశాచిక ఆనందానికి ఓ ఉదాహరణగా పేర్కొన్నారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి, కాంగ్రెస్‌కు ఓటువేస్తే 4శాతం మైనారిటీ రిజర్వేషన్ రద్దుకు ఓటువేసినట్లేనన్నారు. వైఎస్సార్ సీపీ మరోసారి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడం, మోసకారి చంద్రబాబు...రాజకీయాలకు శాశ్వతంగా దూరమై వృద్ధాశ్రమంలో చేరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు లియాఖత్‌అలీ, డాక్టర్.ఏ.వి.సుబ్బారెడ్డి, డెయిరీ డే చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ మస్తాన్‌రెడ్డి, కోటూరి ఈశ్వర్, జన్నేరాజేంద్రనాయునివారు, అంబేద్కర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

బి.కొత్తకోట : వైఎస్సార్‌సీపీ తరపున పోటీచేస్తున్న రాజంపేట పార్లమెంటు అభ్యర్థి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డిద్వారకనాథరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దిరెడ్డి కవితమ్మ ఓటర్లను కోరారు. మంగళవారం ఆమె గుమ్మసముద్రం, వేమిలేటికోట పంచాయతీల్లోని బుచ్చిరెడ్డిగారిపల్లె, కొండకిందపల్లె, ఓడిగలవారిపల్లె, గండువారిపల్లె, బావగారిపల్లె, అచ్చమ్మకోట, ఓబిరెడ్డిగారిపల్లె, వేమిలేటికోట, బండమీదపల్లె, కొత్తపల్లె, గుండ్లవారిపల్లెల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి నియోజకవర్గంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమాల్లో సర్పంచులు చంద్ర, రవికుమార్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ ఎస్.సురేష్‌రెడ్డి, కవిత, మాజీ సర్పంచు ప్రమీల దేవేంద్రరెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మి సంతోష, గ్రామకమిటి అధ్యక్షుడు సదాశివరెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.


బుచ్చిరెడ్డిగారిపల్లెలో కవితమ్మ ప్రచారం

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **S. NISAR AHAMAD** S/o. **Haji Pyarejan,**
D.No. 12/5, Thyagaraja Street, Madanapalle - 517325

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **164-MADANAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **S. NISAR AHAMAD** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	1st Addl Junior Civil Judges Court, Madanapalle	**Case Number not allotted**	**Pending**	**FIR No. 46/2024 Nimmanapalle P.S., Annamayya District U Sec 188 IPC On 22-03-2024,** the accused has conducted meeting with the some other persons outside the mosque in violation of Election notification

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed	Maximum Punishment Imposed
		NOT APPLICABLE	

S. NISAR AHAMAD S/o. **Haji Pyarejan,**
D.No. 12/5, Thyagaraja Street,, Madanapalle - 517325, ✆ 9885752124